కథ

# హరేరామ హరేకృష్ణ రోడ్డు

మధురాంతకం నరేంద్ర



రూయా ప్రభుత్వాసుపత్రి ముందు నుంచీ పక్కకు తిరిగి, హరేరామ హరేకృష్ణ రోడ్డుకు సరిహద్దులాగున్న వారధి గట్టు పక్కకు గబగబా అడుగులేస్తూ, "కొంచెం మెల్లింగా నడువు మేస్త్రీ! నా పెండ్లాం అంత బిన్నాగా నడవలేదు..." అన్నాడు మారెప్ప. మేస్త్రీ ఆగి, బాధపడుతున్నట్టుగా పెదవులు చప్పరించి "అవున్రా మారెప్పా! పెండ్లాం గర్భంగా వుండాదని ఆమాదిరిగా గడ్డం పొడుగ్గా పెంచితే సరిపోతిందా? యిట్లాంటప్పుడు యీ మాదిరిగా యీధులు తిప్ప గూడదని తెలవదా నీకు?" అని మందలించాడు. ఆ తరువాత మారెప్ప సమాధానం కోసం యెదురుచూడకుండా ప్లాస్టిక్‌పొట్లాలు వేలాడుతున్న తోపుడుబండి దగ్గరికెళ్ళి "యేం నారప్పన్నా! బాగుండావా? నేను చెప్పినట్టుండే ఆడమనిషేమైనా అగుపడిందా చెప్పు?" అని అడిగాడు.

బండి కట్టువైపున ప్లాస్టిక్ కుర్చీలో కూర్చున్న నారప్ప "యేం మునిరత్నంరెడ్డీ! యీపొద్దెవురో కొత్తోళ్ళను పట్టినట్లుండావే! యాటికి తొడుక్కోని పోతాండావు?" అంటూ తానూ ప్రశ్ననే ప్రసారంచేశాడు.

నీడల్ని తూర్పుకు పెంచుతూన్న సాయంకాలపు యెండ రోడ్డుపైకి జేవురురంగు వెలుతుర్ని పలచగా పరుస్తోంది. రూయాసుపత్రి ద్వారం ముందున్న రెండు పండ్లబండ్ల దగ్గర రోగుల బంధుమిత్రులు బేరాలుచేస్తున్నారు. కూడలిలో కట్టిన సిమెంటు ద్వీపం పక్కన మూడు ఆటోలు నిస్త్రాణంగా నిలబడివున్నాయి.

హరేరామ హరేకృష్ణ రోడ్డుకు అటు దేవస్థానం బస్టాండు పక్కనా, యిటు ఫారెస్టాఫీసు గోడపక్కనా వొకదాని వెంట వొకటిగా కట్టిన గుడిసెలు అడవిలోంచీ పారిపోయి వచ్చిన తండా మనుషుల్లా గజిబిజిగా కనబడుతున్నాయి. రేకులూ, అట్టలూ, గుడ్డలూ, ప్లాస్టిక్ కాగితాలూ, విరిగిన చెక్కలూ, పగిలిన రాతి పలకలూ, పెంకులూ, చివరకు మట్టీ, యేది దొరికితే అది గోడలుగా, తలుపుగా, పైకప్పుగా మలుచుకున్న చీదరవాదర గుడిసెలు.... పడుకోడానికి చాలనివీ, నిల్చోడానికి కుదరనివీ అయిన చిన్నచిన్న యిండ్లు... వొకదానికీ మరోదానికీ మధ్య మూడురాళ్ళపొయ్యిలకూ, బకెట్టుపట్టే జలధారులకూ మాత్రమే స్థలాన్ని మిగిలించిన తావరాలు... యింకా పనుల నుండీ మనుషులు తిరిగి రాకపోవడంతో దిగాలుగా జోగుతున్న కాపురాలు.

సగందూరం వచ్చాక, రోడ్డుకు దక్షిణం వైపున తొమ్మిది పదడుగుల పొడవున్న పాముపుట్ట పక్కకు చేయిచాపుతూ "అదేరా యింక నీ యిల్లు. యీడుండే గుడిసెల్లో యింత జమ్మనుండే గుడిసెయింకొకటి లేదు..." అన్నాడు మునిరత్నం రెడ్డి.


భయంతో వణికిపోతూ భర్త చేతిని గట్టిగా పట్టుకుని "ప్ప...ప్ప..ప్పాము... ప్పుట్ట.." అని అరిచింది యింద్రాణి.

అడ్డంగా నిలువుగా వేలాడుతున్న దారపప్పోగులతో, రకరకాల పసుపూ కుంకుమబొట్లతో, పైకెగసిన పాము పడగలా దర్పంగా వున్న పుట్టకు దండం పెట్టుకుని, లెంపలేసుకున్నాక "దేవతాపాము.... రెండుతలలుండాయని చూసినోళ్ళు చెప్తారు... పుణ్యాత్ములగ్గానీ కనబడదంటారు. అందురికీ కావాలన్నా యీ తావుదొరకదు" అన్నాడు మునిరత్నంరెడ్డి.

"పక్కనింత పెద్దపుట్టుంటే కంటి మింద రెప్పబడితిందా? దీనికంటే ఆ రైలుషెడ్లో పడుండేదేమేలు. పోదాంపద..." అంటూ యింద్రాణి మెగుడి భుజం పట్టి వెనక్కు లాగింది.

పక్కగుడిసెముందు వక్కాకు నములుతూ కూర్చున్న పండుముసలావిడ "యిప్పుడో రేపో అనేట్లుండాది... యెన్నోనెల అమ్మణ్ణీ!" అని అడిగింది.

"చూస్తివా, నువ్వు నక్కను దొక్కొచ్చినావు. పక్కన్నే అవ్వగూడా వుండాది...." మునిరత్నంరెడ్డి మారెప్ప నెత్తిపైని మూటను బలవంతంగా కిందికి దింపాడు... "యెదురుగ్గా రుయ్యాసుపత్రి... ఆపక్క హరేరామ హరేకృష్ణ దేవళం... నొప్పులొస్తే అయిదుని మిషాల్లో ఆస్పత్రిలో వుంటావు... లేదంటే అవ్వ పక్కన్నే వుంటుంది. ఆచేత్తో యెన్ని కాన్పులు చేసిందో యెవురికి తెలుసు?"



యింద్రాణి గుడిసె పక్కకేసి కళ్ళు చిట్లించుకుని చూశాక, పుట్టకేసి బెదురుగా చూస్తూ, ముందుకు అడుగేసింది. గుడిసెపక్కకెళ్ళాక వంగబోయి, శరీరం తూలినట్లుగా నేలపైన చతికిలబడిపోయింది.

"అంత గర్భంలో వుండేటప్పుడు ఆ మాదిరిగా వొంగ గూడదు కొడకా!" అని కసిరింది పక్కింటి ముసలావిడ.

యింద్రాణి నేలపైన పడివున్న చీరపేలికను చేతబట్టుకుని "యీకోక... యీకోక... యిది... యిది మా అమ్మది మాదిరేవుండాది..." అని యేడవబోయింది.

"నా పెండ్లాం వాళ్ళమ్మానాయిన్లను యెతకతా వుండాదన్నా! ఆ మగసాయిండే మనుషులు యీవూర్లోనే యాడ్నో వుండారని యెవురో అన్నారంట! అప్పట్నుంచీ యీ మాదిరిగా కిందా మీదావతాండాది." అన్నాడు మారెప్ప.

"చూస్తివా, అదీ నాగదేవత మగత్యం!" మరోసారి పుట్టకు దండం పెట్టుకున్నాడు మునిరత్నంరెడ్డి. "కావాల్సుండే మనుషుల్ని యేమాదిరిగా చెయ్యిపట్టుకోని నూక్కొనొస్తావుండాదో చూడు."

"మా మామకు అరవైదాంకా వుండచ్చన్నా! మా అత్తకింకో రెండు మూడేండ్లు తక్కవుంటాది. ఆయిన పొడుగ్గా చెయ్యెత్తు మనిషి. సన్నంగా నిట్రాతి మాదిరుంటాడు... ఆమె బక్కంగా నా పెండ్లానికి అక్కమాదిరిగా కనబడతాది... నా మరదలు పయిటేస్తాది.."

యింద్రాణి కళ్ళల్లోంచి ధారలుగా జారుతున్న కన్నీటికేసి వింతగా చూస్తూ "యెన్నాళ్ళయ్యింది వాళ్ళు తప్పొయ్యి..." అని అడిగాడు మునిరత్నంరెడ్డి.

మారెప్ప అప్పుడప్పుడే చీకటిని కప్పుకోబోతున్న గుడిసెలకేసి బిత్తరచూపులు చూశాక "వాళ్ళు తప్పోలేదన్నా! మేమే వాళ్ళకు చెప్పకుండా...." అంటూ గొణిగాడు. "మదనపల్లెలో వుండేటప్పుడు, అక్కడ్నే చెరువుగెవిదగ్గిర గుడిసేసుకోనుంటిమి. మా అమ్మా, అప్పా, తమ్ముడూ... పక్కగుడిసెలో జేరినారు నాపెండ్లాం, వాళ్ళమ్మా, నాయినా, చెల్లీ... మేమిద్దరూ కొండకొచ్చి పెండ్లిజేసుకున్నాము. తిరుక్కోని మదనపల్లెకు పొయ్యేసరికి వాళ్ళూలేరు. మావోళ్ళూ లేరు..."

మునిరత్నంరెడ్డి పరవశంగా పళ్లికిలించి "లవ్వు మారేజీ అని చెప్పు... పెద్దోళ్ళకు తెలవకుండా పారొచ్చి పెండ్లి జేసుకున్నారు... యేంటోళ్ళు మీరు?" అని అడిగాడు.

''వాళ్ళు వుప్పరోళ్ళు...మేం కురవ...''

మునిరత్నంరెడ్డి మరోసారి నవ్వేశాక ''మనమడు పుట్టినాక యెవురైనా కలిసిపోతార్లే అని యిప్పుడు వాళ్ళకోసరం యెతకతా వుండారుమీరు... గెట్టోళ్ళురా మీరు గెట్టోళ్ళు...'' అన్నాడు.

యింద్రాణి పెద్దగా వెక్కిళ్ళు పెట్టి ''మా చెల్లికి వొళ్ళు బాగలేదు.. మా నాయినకు వుబ్బసం.. మా అమ్మకు.. మా అమ్మకు'' అంటూ చివరకు పెద్దగా యేడ్చేసింది.

మారెప్పనేదో అడగబోయిన మునిరత్నంరెడ్డి అంతలో ఆగిపోయి ''అవునూ! నువ్వుగూడా ఆడది మాదిరిగా యేడ్చేటట్టుండావేంది? చూసినోళ్ళు నేనే మైనా చేసినాననుకునేరు...'' అని కసిరాడు.

రూయాసుపత్రి కూడలిలో ప్లాస్టిక్‌పాట్లాల బండి ముందు యిద్దరు బేరగాళ్ళు కనబడుతున్నారు. పక్కనే వచ్చి ఆగిన తోపుడు బండిపైన యిత్తడి యిడ్లీ గుండా వొకటీ, నల్లటి బాణలి మరొకటీ కిరోసిన్ స్టవ్వులపైకెక్కి వున్నాయి. రోడ్డు కటువైపున కుంప టిపై వేడెక్కుతున్న టీగుండాను చేతబట్టుకున్న గూని ముసలాడూ, అల్యూమినియం డబరాలో సమో సాలూ, వడలూ అమ్ముతున్న నడివయస్సు స్త్రీ పక్కప క్కనే కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారు. ఖాళీ అయిన సత్తుకారియర్లు పట్టుకుని, మాసిన సవకాలు భుజానేసుకుని హుషారుగా వస్తున్న కూలీలు కొందరు గుడిసెలకేసి వస్తున్నారు. స్కూటర్లూ, మోటరుసైకిల్లూ కొన్ని ముఖాలు పక్కకు తిప్పకుండా రోడ్డుపైన దూసుకెళ్తున్నాయి.

''నెలకు నూటయాభై బాడిగ... సక్రంగా జూసు కోండి.. దినం లేటుజేసినా పదిరూపాయల వడ్డీ పడ తాది. అదీలెక్క... నాకు రేపు స్లాబేసే పనుండాది. దొరికినంత మంది కూలోళ్లని జవురుకోని పోవాల్ల... వొకతూరి గుడిసెలనంతా కలబెట్టేసొస్తాను'' అంటూ పక్కకు తిరిగాడు మునిరత్నంరెడ్డి.

గోతం మూటను ముసలావిడ పక్కకు జరిపాక ''కొంచెపు యిక్కడ్నే గుచ్చోని పెద్దమ్మతో మాట్లాడతా వుండు. నేనూవొకతూరి మనోళ్ళకోసరం యెతికేసొ స్తాను'' అన్నాడు మారెప్ప.

యింద్రాణి వెక్కుతూనే ''మొబ్బయిపోతాంది. బిన్నగా వచ్చెయ్యి... నాకీ పుట్టనుజూస్తావుంటే గుండె నీరయిపోతాంది'' అంది.

నాలుగడుగులేశాక మునిరత్నంరెడ్డి ''వూరికేనే బయపడే ఆడదానితోనువ్వూ, తెంపరి దానితో నేనూ వొకే మాదిరిగా అగసాట్లుపడతావుండాం గదరా!'' అని సరాయించబోయాడు.

''అదేన్నావద్దనింది'' అంటూ మారెప్పటక్కున ఆగి పోయాడు. ''నీకు పెండ్లయ్యి బిడ్డాపాపావుండారు. నువ్వెతుకులాడతావుండేది మూడునాలుగుతూర్లు మొగుళ్ళను మార్చేసిన పలాతన కోసరం... అందరూ అదే మాదిరుంటారనుకోబాకు'' అని జాడించేశాడు.

మునిరత్నంరెడ్డి మారెప్ప చేయిపట్టుకుని లాగక పెద్దగా నవ్వేసి ''నువ్వింకా చిన్నోడు. నీకిదంతాతెల వదు. అది మొగుళ్ళను మార్చిందే అనుకో! అయినా నమ్మిందంటే పాణం యిస్తాది. నమ్మినోళ్ళను యిడిసే పెట్టేది యిదాయికంగాదు. చూస్తావుండు, దానితో గుట్టుగా కాపరం బెట్టేస్తాను'' అన్నాడు. మారెప్ప వెనుదిరిగి ముసలావిడ పక్కన మూటలాకుర్చున్నా భార్యకేసి దీనంగా చూశాక ముందుకు నడచాడు.

రూయాసుపత్రి కూడలి నుంచీ రోడ్డుపైకి కూలీలు జట్లుజట్లుగా వస్తున్నారు. నలిగిన పంచలూ, మాసిన చొక్కాలూ, చినుగుల సవకాలూ, వెలిసిన చీరలూ, పొసగని రవికెలూ, పది పదిహేనేండ్లనుంచీ అరవ యిడెబ్బయిదాకా రకరకాల వయసులు... కూలీల గుంపు మట్టిపూల దొంతరలా కదులుతోంది. వాళ్ళ నవ్వులూ, తుళ్ళింతలూ, కబుర్లూ, పరాచికాలూ రోడ్డును కవ్విస్తున్నాయి. కూడలిలోని తోపుడుబండ్ల వాళ్ళు వాళ్ళను వూరించడంలో పోటీపడుతున్నారు. కూలీలు నడుస్తుండగా పైకిరేగిన దూళిమేఘాలు కూడలి దగ్గర పల్చటి తెరలా పైకెగసి, పనిచేసి అల సిన శరీరాల నుంచీ విరజిమ్ముతున్న చెమట వాస నతో కలిసి ఆ ప్రాంతాన్నంతా కమ్మటిగాటు వాసనతో మత్తుగా, కమ్మేస్తున్నాయి.

అట్టల, చెక్కల తలుపులు తెరుచుకున్న గుడిసెల ముందు మూడురాళ్ళపొయ్యిలపైన నీళ్లడేగిశాలూ, యెసురుగిన్నెలూ వేడెక్కుతున్నాయి. అంతవరకూ నిస్తేజంగాపడివున్న రోడ్డు అంచులు, కూలీలరాక మొదలవడంతో తేనెతుట్టెలా తత్తరించసాగాయి.

హరేరామ హరేకృష్ణ మందిరందాకా వ్యాపించిన గుడిసెలదాకా వచ్చాక, చివరి గుడిసెముందు ఆగి, పొయ్యి ముందు కూర్చున్న ముసలావిడతో ''యేం కాంతమ్మా! సంజప్పలేడా యింట్లో?'' అని అడిగాడు మునిరత్నంరెడ్డి.

గుడిసెలోంచి పంచ గట్టుకుంటూ బయటికొచ్చిన బక్క పలచటి ముసలాయిన ''యిప్పుడే తానంజేసి నాన్లే మేస్త్రీ!'' అన్నాడు.

''రేపు స్లాబేయాల్ల.. వేరే కాంక్రీటోళ్లను పిలవాటం లేదు... అంతా చేతికలుపుడే! వేరేమాట చెప్పకుండా తెల్లార్తోనే కిష్టానగర మొచ్చిచేరు'' అన్నాడు ముని రత్నం రెడ్డి.

పొయ్యిలోంచీ తీసిన కొరివితో బీడీ వెలిగించుకు న్నాక ''వారం మధ్యలో వేరేపనికి పోతే మా మేస్త్రీ గొమ్మునుంటాడా? ముందాయినకో మాట చెప్పు...'' అన్నాడు సంజప్ప.

''రామాంజులు మేస్త్రే గదా! నామాట దాటతాడా ఆ మనిషి? అదిసరేగానీ మా చంద్రి యీపక్కనేమైనా గనబడిందా?'' మునిరత్నంరెడ్డి ఆత్రుతతో అడిగాడు.

మారెప్ప గబగబా గుడిసెముందుకెళ్ళి ''అన్నోవ్! సన్నంగా పొడుగ్గా నిట్రాతి మాదిరుండే పెద్దయినా, పొడుగ్గా వంగిపోయినడిచే పెద్దామే, పయిటేసుకునే ఆడబిడ్డా... వాళ్ళది ముదిగుబ్బ. యిక్కడేమైనా కనబ డినారాన్నా?'' అని అడిగాడు.

బీడీ పొగను ఆస్వాదిస్తూ అరమోడ్పుకళ్లతో చూసి ''ప్చ'' అని పెదవి విరిచాడు సంజప్ప. ''ముదిగు బ్బేనా? లేకపోతే పక్కన పల్లా?''

''ముదిగుబ్బకు మూడుమైళ్ళు... టంకసాని పల్లె.''

''మాది నల్లచెరువులే! ముదిగుబ్బలో నాకు తెల వని మనిషెవ్వర్రా అని అడగతాండా...''


''పోనీ, యాభై అరవైదాంకా వుండే ముసిలా యినా, ముసిలామె, సన్నకొడుకూ, వాళ్ళది అంగిలి దెగ్గిర కరిదాసినపల్లె.... వాళ్ళేమైనా ఆగుపడ్నారా?'' మారెప్ప గొంతు జీరబోయింది.

గుండెలనిండా పీల్చిన పొగను ముక్కులతోనూ, దొర్రి నోటితోనూ విడిచిపెడుతూ సంజప్ప వేదాంతిలా నవ్వేశాడు– ''ఆమాదిరి అడిగితే పోవిడిజెప్పేదాని కయి తిందా నాయినా! యీపక్కనుండే గుడిసెల్లో ఆ మాదిరి కుటుంబరాలు చానానే వుండాయి. చూడుబో....''

పొయ్యిముందు కూర్చున్న ముసలావిడ ''మాపె నుగొండోల్లెవురైనా పనిలోకొస్తే చెప్పు మేస్త్రీ! నాకూ తురూ, అల్లుడూ...'' అంటూ అర్ధాంతరంలో ఆగి పోయి సంజప్పకేసి భయంగా చూసింది.

''రేపు నువ్వుగూడా కిష్టానగరం రావాల్ల కాంతమ్మా! రాకపోతే గొమ్మునుండను. స్లాబేస్తానే బిర్యానీ వుంటింది. యెంత తిన్నా వొద్దనేదిలేదు.'' అంటూ ముని రత్నంరెడ్డి వచ్చినదారినే వెనక్కుమల్లాడు.

''యేం మేస్త్రీ! కొంచెం మమ్మల్ని గూడా కండ్ల జూడు సామీ! యేదో పనికిరాని పనికయినా పనికిరా కపోంమేం..'' పక్కగుడిసె ముందుకూర్చున్న గడ్డపా రలాంటి మనిషి పలకరించాడు. అతడివెనకేనిల్చుని పొయ్యికేసి చూస్తున్న పారలాంటి స్త్రీ ''యిప్పుడీ మేస్త్రీకి చంద్రితప్ప యింగొకరు అగుపడర్లే!'' అని వేళాకోళం చేసింది.



''చూస్తివా! కన్ను చూస్తావుండంగానే కంటిపాపను గొట్టేసేరకం! యీ మాదిరి చిలకాగోరింకల్ని నువ్వుచూసుండవు....'' అంటూ మునిరత్నం గుడిసె ముందుకు నడచాడు.

అటుకేసి తిరగబోయిన మారెప్ప అంతలో వులిక్కిపడి ''యెందుకే ఆమాదిరి పరిగెత్తుకోనొస్తాం డావు? నీకేమొచ్చింది?'' అనిగింజుకున్నాడు.

గుడ్డపేలికనొకదాన్ని ముందుకు చాపుతూ ''యిది...యిది... మా అప్ప... సొక్కాయి....'' అంటూ యింద్రాణి మాటలతో బాటూ యేడుపును మిలాయించింది.

గుడ్డపేలికను అటూయిటూ తిప్పి చూశాక, భార్యకేసి జాలిగా చూస్తూ ''యీ మాదిరి గుడ్డలు అంగిట్లో చానావుంటాయి. యిది మీనాయినదే అని యెట్లా చెప్పేది?'' అని అడిగాడు.

కన్నీటితో అలుక్కుపోయిన ముఖం నీటజాలు కిందున్న రాతిసోలుపులాగా కనబడుతూండగా ''కాదు.. కాదు.. యిది మా అప్పదే... కావాల్లంటే వాసన జూడు... యిది మా అప్ప...'' అంటూ యింద్రాణి బోరుమంది.

తనకేసి అదోలా చూస్తున్న నడి వయస్సు స్త్రీతో ''ప్చ్... అదేంలేదు సుబ్బమ్మా! వీళ్ళిద్దురూ పెండ్లి చేసుకున్నోళ్ళు.. కొంచెం వుడుకు చల్లారినాంక మదనపల్లెకి తిరుక్కోని పొయి జూస్తే వాళ్ళోళ్ళూ లేరు, వీళ్ళోళ్ళూ గనబళ్ళేదు. అప్పట్నుంచీ వాళ్ళకోసరం యెతుకులాడతావుండారు'' అన్నాడు మునిరత్నం రెడ్డి. యింకా అనుమానంగా చూస్తున్న సుబ్బమ్మకు ''నాలుక్కాళ్ళ మంటపంకాన్నించీ పనిలోకి తొడుక్కోని పొయినాన్లే! నమ్మకంగా పడుంటారని ఆ పుట్ట పక్కనుండే గుడిసెదీసిచ్చినా...'' అంటూ మరికాస్త సమాచారం అందించాడు.

హేండిళ్ళతో రెండు సత్తుకారియర్లనూ, స్టాండు పైన పెద్దబుట్టనూ మోస్తున్న సైకిలును తోసుకుంటూ వచ్చిన బట్టతలవ్యక్తి ''సమోసాలూ, మురుకులూ, సుండల్... మసాలా వడ...'' అని కేకేశాడు.

''రారా! శెట్టీ! దిట్టంగా యెర్రంగా పిటపిటలాడతా వుండే పిల్ల, వొయిస్సు యిరవైదాంకా వుంటుంది. యీ పక్కనేమైనా కనపడిందా నువ్వయినా చెప్పు'' అని అడిగాడు మునిరత్నంరెడ్డి. సవకంతో కళ్ళుతుడుచుకుంటున్న మారెప్ప ''మా మామ చెయ్యెత్తు మడిసి... నిట్రాయిమాదిరుంటాడు. మా అత్త నా పెండ్లానికి అక్కమాదిరిగా అగుపడతాది. వాళ్ళతో గూడా వొక బిడ్డ....'' అని ఆనవాలు చెప్పబోయాడు.

యింద్రాణి వెంటనే అందుకుని ''ఆ పుట్ట పక్కనుండే గుడిసెలో వాళ్ళే వుండిపొయ్యిండాలా.. ఆ గుడ్డ పేలికలు మా అప్పదీ, అమ్మదీ.... కావాల్లంటే మానాయిన చొక్కాయి గుడ్డ వాసనజూడు...'' అంది జీరబోయిన గొంతుతో.

సైకిలుశెట్టి ముఖం మొటమొటలాడించి ''ఆ తావులో వొక ముసిలాయినా, ముసిలామే, వొక ఆడబిడ్డ వునిందేమో నిజమే! అయితే ఆ ముసిలోడు అంత పొడుగేమీ గాదు. ఆమె కొంచెం సన్నంగా వునింది. ఆ ఆడబిడ్డకు పన్నెండు పద్మూడు గూడా వుండవు'' అన్నాడు.

''మాచెల్లి బక్కగా చూసేదానికట్నే అగపడతాది...'' అంది యింద్రాణి బెక్కుతూ.

''యెర్రకోక గట్టుకోనుండేదంతా నా పెండ్లామే అంటే గొమ్మునుంటారా మారెప్పా!'' అంటూ నవ్వేయబోయిన మునిరత్నంరెడ్డి యింద్రాణి వెక్కిళ్ళు వినబడగానే మాటమార్చి ''అయితే వాళ్ళెట్ల బొయినారో నీకేమైనా తెల్సునా శెట్టీ!'' అని అడిగాడు.

శెట్టి పెదవి విరిచి ''కొన్ని దినాలుగా రామాంజులు మేస్త్రీతో జగడాలేసినారు. రెండు దినాలుగా కనబల్లేదు. చెంబూ తప్పేలాలెత్తుకోని యింకో తావు జేరిపొయ్యుంటారు'' అన్నాడు.

రోడ్డుకటువైపున్న గుడిసెలోంచీ సన్నగా పొట్టిగా తొలికలా వెన్ను వంగిపోయిన మనిషి సైకిలుశెట్టి దగ్గరికొచ్చి ''యీ పొద్దు రెండు సమోసాలూ, రెండు మసాలా వళ్లూ...'' అని నవ్వాడు.

సైకిలుశెట్టి నిర్లక్ష్యంగా సైకిలుముందుకుతోసి ''పాత బాకీ తీరిస్తేనే!....'' అన్నాడు.

''యిస్తాన్లే శెట్టీ! మా వజ్రకరూరుదగ్గిర నిన్న నాలుగు చినుకులు రాలినాయంట! మొదలు పెట్టిందంటే యింక వద్దంటే వానలు కురిసే కావాల్ల... అదీ ఆ నేల మగత్యం. నాలుగు మడకలు తెగినాయంటే వొద్దంటే దుడ్డు.... నీకు నూర్లునూర్లుగా పారేస్తా...'' అన్నాడతను.

''ముదిగుబ్బలో వానలు పడినాయేమో! మా అప్పేమైనా ముదిగుబ్బకుపొయినాడేమో!...'' యింద్రాణి మొగుడిచేతిని గట్టిగా పట్టుకుని మళ్లీ యేడవబోయింది.

''ఆ పోతప్ప మాటలు నిజమనుకునేవు పాపా నువ్వు! వానిదంతా జల్లి కూతలు... ఆరేడు నెల్లుగా వాడామాటే అంటావుండాడు. మా కనేకల్లులోనే చినుకురాల్లేదు. యింక వజ్రకరూర్లో చెప్పాల్సిన పనే లేదు...'' అన్నాడు సుబ్బమ్మ మొగుడు.

సైకిలుశెట్టి ముందుకెళ్లిపోయాడు. పోతప్ప నవ్వబోయి, అంతలో కోపం పెల్లుబకడంతో అదోలా మూలిగి ''పెద్ద సత్తెరుచ్చెంద్రుడులే నువ్వు!'' అని రుసరుసలాడాడు.

రూయాసుపత్రిలో యేడుగంటల 'విజిటింగ్ అవర్సు' ప్రారంభమయినట్టు తెలియజేయడం కోసమన్నట్టుగా కూడలిలో మనుషుల హడావుడి చెలరేగిపోతోంది. తోపుడు బండ్ల దగ్గర కూలీలు గుమిగూడిపోతున్నారు. అలిపిరికొండపైన అంతవరకూ పాలిపోయినట్టుగా కనిపించిన తిరునామాలూ శంఖచక్రాల దీపాలు చీకటి చిక్కనయ్యేకొద్దీ వెలుతురును పెంచుకుంటున్నాయి.

హరేరామ హరేకృష్ణ రోడ్డుకు రెండు వైపులావున్న గుడిసెలముందు పొయ్యి మంటల డాలు స్పష్టంగా కదలాడుతోంది. పొయ్యిలముందు కూర్చున్న అలసిన ఆడవాళ్ళు యాంత్రికంగా గిన్నెల నాడిస్తున్నారు.

పక్కగుడిసెలోంచీ దబదబమన్న చరుపులూ, మెల్లగా యేడుపూ వినబడగానే మునిరత్నంరెడ్డి అటుకేసి తిరిగి యేదో చెప్పబోయాడు. మరోసారి శబ్దం పెద్దగా వినబడగానే అటువేపుకేసి పరిగెత్తి, గుడిసెలోకి తొంగిచూసి ''వోర్నీ పాసుగూలా! యిది నీ గుడిసా కొల్లప్పా! యెట్టికి దొరికిందనా పెండ్లాన్నామాదిరిగా వుతికి పారేస్తావుండావు?'' అని కసిరాడు.

గుడిసె లోపలినుంచీ విరిగిన మడకలాగున్న ముసలాయనొకడు వున్నాదిలా బయటికొచ్చి ''యీ దొంగముండ నీపొద్దు నరికేస్తా....'' అని గీపెట్టాడు.

వూడిపోతున్న పంచతో, జారిపోతున్న సవకంతో, మట్టిగొట్టుకుపోయిన తలతో, యెముకల గూడులాగున్న శరీరంతో భీకరంగా కనిపిస్తున్న ముసలాయనను చూసి భయపడుతూ యింద్రాణి మొగుడి వెనక్కు జారుకొంది.

''నరకతావు... నరకతావు... వుండే దుడ్డును సక్రంగా యెత్తిపెట్టుకునే పుడసత్తు లేదుగానీ నన్ను నరికేదానికి మాత్రం అయితింది....'' గుడిసెలోపలి నుంచీ అడగొంతు కయ్యిమంది.

కొల్లప్ప రౌద్రంగా అటూయిటూ చూసి, గుడిసె



# రెండేళ్ళల్లో నా పెళ్ళి...

సినిమా హీరోయిన్లని ఎప్పుడు పెళ్ళి గురించి అడిగినా తెగ సిగ్గుపడిపోతూ, ''నా పెళ్ళికి అప్పుడేం తొందర? దానికి ఇంకా చాలా టైముంది'' అంటూ మాట తప్పించేస్తుంటారు. ఈ విషయంలో కత్రినా ఇందుకు పూర్తి విరుద్ధం. రెండు సంవత్సరాల తరువాత తాను పెళ్ళి చేసుకోబోతున్నానని ప్రకటించి, బాలీవుడ్‌లో సంచలనం సృష్టించింది. టాలీవుడ్ పెద్దగా కలిసిరాకపోయినా, బాలీవుడ్‌లో తన హవా చాటుకున్న కత్రినా, సల్మాన్‌ఖాన్ ప్రేమాయణం విమర్శలకు దారితీసినా, వాటిని తానేమీ పట్టించుకోవడం లేదు అంటోంది. పెళ్ళి కెరీర్‌కి అడ్డు కదా? అని అడిగితే, జీవితంలో పెళ్ళి చాలా ముఖ్యమైంది. కెరీర్ కోసం దాన్ని వాయిదా వేయదలచుకోలేదు అని చెప్పుకొచ్చింది. అయితే వరుడు మాత్రం సల్మాన్ ఖాన్ కాదు అని స్పష్టం చేసింది. ప్రేమ ఒకరితో...పెళ్ళి మరొకరితో!

పైన ప్లాస్టిక్ కాగితం యెగరకుండా పెట్టిన పాత యినపకమ్మీని లాక్కుని ''వొకిటి గాదు రెండుగాదు... వెయినీ్న ముప్పయ్యి.... దీన్నీపొద్దు సంపేస్తా'' అంటూ గుడిసెలోపలికి దూకబోయాడు.

మునిరత్నంరెడ్డి అతణ్ణి గట్టిగా వాటేసుకుని పట్టుకుని ''వోర్నీ వుపద్రంగులా! నిజింగానే చంపేస్తావా యేంది? మల్లంక నీకు గెంజిగాంచి పోసే దిక్కు గూడా వుండదు... జైల్లో చిప్పకూడే గెతి...'' అని మందలించాడు.

రంపు వినబడగానే పక్క గుడిసెల దగ్గిరనుంచీ రకరకాల వయస్సులున్న ఆడవాళ్ళూ మగవాళ్ళూ పరిగెత్తుకొచ్చారు. గుడిసెలోంచీ బయటికి రాబోయిన కొల్లప్ప పెళ్లాం జనాల్ని చూశాక ఆగిపోయి ''కొంచెంగాదు... వొళ్ళు దెగ్గిర బెట్టుకోని దగ్గిర్నే పెట్టుకోమని వెయ్యిసార్లు జెప్పినా యింటివా నువ్వు? యిప్పుడంత దుడ్డెట్ల తెస్తావో తేముందు'' అని శక్తినంతా వుగ్గబెట్టుకుని వికారంగా అరిచింది.

''చీరకొంగులో గట్టుకోమని చెప్తినా లేదా పరిగెల ముండా! చంపేస్తానిన్ను'' కొల్లప్ప అరుస్తూంటే అతడిగొంతు దగ్గరున్న నరాలన్నీ పైకి వుబికి వేర్లలా కనబడసాగాయి. తన పట్టులోంచీ విడిపించుకోవడం కోసం మట్టి పైకెగరేలా పాదాలతో నేలను బరుతూన్న కొల్లప్పను బలవంతంగా మంచంపైకి తోసి, కదలకుండా పట్టుకున్నాక యిద్దర్లో నీగేసిందెవురో తెలుసుకున్నాంక అట్నే చంపేద్దారిలే ముసిలోడా!'' అన్నాడు మునిరత్నంరెడ్డి నోరంతా తెరిచి ముసిలాళ్ళిద్దరికంటే పెద్దగా అరవడానికి ప్రయత్నిస్తూ.

''రేపో మొన్నాడో నార్పలకాడ వానలు పడ్నాయని తెలిసిందే అనుకో! అప్పుడేదుడ్డెత్తుకోని పొయ్యి యిత్తనాలు బేరంచేస్తావు? యిరతంపరతం వుండాదా నీకు? నీ చేతులిరిగిపోనూ, నిన్ను ధూమొచ్చి యెత్తుకోని పోనూ, నీకు పాడెగట్టా.... దొంగనాబట్టా.... పోసుగోలు ముండాకొడకా...'' కొల్లప్ప భార్య దండకంలా తిట్టసాగింది.

''యిత్తనం దుడ్డని తెల్సిగూడా నీగేసినావా లంజాముండా! బటాకోర్ ముండా!....'' కొల్లప్ప వెనక్కు తగ్గలేదు.

''యిప్పుడేం యిత్తనాల్లా ముసిలోడా! యిదేం పొయ్యేగాలం మీకు?'' తన చేతుల్లోంచీ జారిపోతున్న కొల్లప్పను గట్టిగా పట్టుకోలేకపోతూ మునిరత్నంరెడ్డి గసలుపోయసాగాడు.

కొల్లప్ప తమలపాకులతో యెర్రబడ్డ నాలుకను బీడీ పొగలతో నల్లనయిన పై పళ్ళతో అదిమిపట్టి, పెదవుల చివర్లోంచీ యెంగిలిజారి తెల్లటి గడ్డపు వెంట్రుకలపైన్నుంచీ కారుతూండగా పెద్దగా కిలారించి ''రోడ్డుకాపక్కనుండే గుడిసెలో వున్నోళ్ళు రొండుదినాలుగా అయిపులేరు. నా గుడిసెలో వుండాల్సిన రూకలూ గనబడాటంలేదు'' అని అరిచాడు.

పుట్టపక్కనుండే గుడిసెకేసి తిరిగి చూశాక ''అయ్యయ్యో! మా అమ్మాఅప్పా అట్లాంటోళ్ళు గాదు... అట్లాంటోళ్ళు కానేకాదు..'' అని గింజుకుంది యింద్రాణి. మారెప్ప వులిక్కిపడి భార్యకేసి బిత్తర చూపులు చూశాడు. గుడిసెలోంచీ గోదురుకప్పలా బయటికెగిరి దూకిన కొల్లప్ప భార్య, వూడిపోయిన చీరా, బొత్తాలూడిపోయిన జాకెట్టూ కకావికలుగా యెగురుతూండగా ''వాళ్ళు మీ అమ్మానాయినానా? అయితే నాదుడ్డక్కడ పెట్టేదాకా నిన్ను కదలీనే నా సవితీ!'' అని పెద్దగా ఘోషించింది.

''నన్నిడువన్నా! నా దుడ్డెత్తుకోని పొయిన నాకొడుకునీ పొద్దు మట్టు బెట్టకపోతే నేనొక అమ్మా అబ్బకు పుట్టినోడ్నేగాదు...'' మునిరత్నంరెడ్డి చేతుల్లో యిరుక్కున్న కొల్లప్ప, పిల్లాడి చేతుల్లో చిక్కుకున్న తూనీగలా కొట్టుకులాడసాగాడు.

''ఛత్, గొమ్మునుండండి'' వీలయినంత గట్టిగా అరవడానికి ప్రయత్నించడంతో మునిరత్నంరెడ్డి గొంతు కీచుకీచుగా పలికింది. ''ఆ మనిషి ఆడపడుండే పాతపేలికల్నిజూసి వాళ్ళమ్మానాయినే ఆగుడిసెలో వుండిపోయినారని తెలివిలేకుండా రాద్ధాంతం జేస్తావుండాది. గర్బంతో వుండే మనిషికి అరులోమరులో అంటే యిదే!''

''మ్మేయ్! యాడ్నించీ పోదాం పద ముందు...'' అంటూ మారెప్ప భార్యచేయి పట్టుకుని రోడ్డుపైకి లాక్కెళ్ళిపోయాడు.

కరెంటు స్థంభాలపైన్నుంచీ దీపాలు విరజిమ్ముతున్న వెలుతురు యింకా చీకటి మాసికలు తొడుక్కునే వుంది. స్కూటర్లూ కార్లూ రోడ్డుపైన మిగిలిన చీకటిని బెదిరించలేకపోతూ పారిపోతున్నాయి. హరే రామ హరేకృష్ణ గోపురం ముందు మోహరించిన ఫ్లడ్ లైట్లు వీలయినంత దూరం పెత్తనం చలాయిస్తున్నాయి. గుడిలోపల జరుగుతున్న భజన స్పష్టాస్పష్టంగా దొర్లుకొస్తోంది.

రూయాసుపత్రిముందు జనాలు రొదచేస్తూనే వున్నారు. రోడ్డు మొగదల్లోని తోపుడు బండ్ల చుట్టూ కూలీలు దీపం చుట్టూ మూగే యీసుళ్ళలా ముసురుకుపోతున్నారు. రోడ్డుకిరువైపులా గుడిసెల్లోపల వెలుగుతున్న బుడ్డీదీపాలూ, పొయ్యిల మంటలూ వెలాతెలాపోతున్నాయి.

వో గుడిసెముందు, పొయ్యి పక్కన కూర్చున్న ముసలావిడ కెదురుగా, రాతికూసానికానుకున్న ముసలాయినకు కాస్తదూరంలో నిలబడి, నీళ్ళుపోసుకుంటున్న యువకుడికేసి అనుమానంగా చూస్తూ యింద్రాణి ఆగిపోయింది.

ముందుకు పడబోయిన అడుగును వెనక్కులాక్కుంటూ ''మ్మేయ్.. మ్మేయ్...'' అంటూ భయంతో యెండుకుపోయిన పెదవుల్ని కదపడానికి ప్రయత్నించాడు మారెప్ప. తర్వాత యెవరో తరుముతున్నట్టుగా పరిగెత్తి పుట్టపక్కనున్న గుడిసెచాటుకెళ్ళి నిల్చున్నాడు. యింద్రాణిగూడా రొప్పుతూ రోజుతూ పరిగెడుతున్నట్టుగా నడవసాగింది.

పుట్టకెదురుగా గోతంమూట పక్కన కూచున్న ముసలావిడ ''గర్బంతో వుండే మనిషామాదిరిగా పరిగెత్తగూడదయ్యెలూ!'' అని హెచ్చరించింది.

''మానాయినేనా! సరింగా చూసినావా?'' అంటూ భార్యను హడావుడిగా అడిగాడు మారెప్ప.

''నన్నేడజూడనిచ్చినావు? దెయ్యాన్ని జూసినట్టుగా పరిగెత్తుకొస్తిని గదా!.... '' యింద్రాణి నీరసంగా కసిరింది.

ముసలావిడ నీడలా ముందుకువంగి ''యెవురు? యెవురు?'' అని గొంతు తగ్గించి రహస్యంలా విచారించింది.

మారెప్ప ఆవిడకేసి వంగి ''అవ్వా! ఆపక్కన, ఆ చెత్తదిబ్బపక్కన, కరెంటుపోలుండాదే, దానికాపక్కన, ఆ నూనె కాగితాల గుడిసెలో యెవురుండారు? వొక పెద్దాయినా, వొక పెద్దామె.. వొక కొడుకూ.. ఆయినకు యాఫై అరవై వుంటాది.... ఆమికి నలపై యాఫై వుంటాయి..... వానికి యిరవై ముప్పయి



## మీరే డిటెక్టివ్!?

నిర్వహణ: అన్య

## మిలియనేర్ మరణం

కోటీశ్వరులెప్పుడూ వార్తల్లోనే వుంటారు. వాళ్ల ప్రతి కదలికనూ ప్రేక్షకులు, పాఠకులు ఆసక్తిగా గమనిస్తూనే వుంటారు. మరి, ఫోర్బ్స్ లిస్ట్‌లో ''ప్రపంచం లోని పదిమంది అత్యంత ధనికుడిలలోఒకతె''గా చేరిన స్త్రీ ఆత్మహత్య చేసుకుంటే ఆ వార్త కలకలం సృష్టించదా!

నిజానికి ఈ సంఘటన జరిగి అయిదేళ్లు గడిచింది. ఆస్తి పంపకాలు జరిగి పోయాయి. వారసులు కూడా మిలియనేర్లయ్యారు. ఆమె పేరు మీద స్మారక సంస్థలు ఏర్పాటుచేశారు. అనాథ శరణాలయాలు కట్టించారు. స్కాలర్‌షిప్పులు ప్రారంభించారు. అయితే, ఒక పోలీసు ఇనస్పెక్టర్‌కు మాత్రం అనుమానం తొలుస్తూనే వుంది. అతను సుదీర్ఘ పరిశోధన చేశాడు. రకరకాల 'క్లూ'లు సేకరించాడు. అనేకమందిని ప్రశ్నించాడు. 'ఆమె'కు ఆత్మహత్య చేసుకోవలసిన అవసరం ఎంత మాత్రం లేదు. ఒకరోజు తన మిత్రుడైన డిటెక్టివ్‌తో ఇదే సందేహం వ్యక్తం చేశాడు.

''ఆమె పొడగిరి. అంటే, కాళ్ల పొడుగుతో పోలిస్తే, నడుం పైభాగం కాళ్ల పొడుగులో సుమారు సగం వుంటుంది. డైనింగ్ టేబుల్ పక్కన కుర్చీమీద కూర్చుని గుండెల మీద కాల్చుకుంది. బులెట్ కిందినుండి పైకి ప్రయాణించింది. అది తక్షణ మరణమే. ఆమె కిందపడింది గాని పిస్టల్ పట్టుకున్న కుడిచెయ్యి టేబుల్ మీద వాలింది. ఆమె, ఆ పొజిషన్‌లో కూర్చుని ఎందుకు కాల్చుకుంది? పైగా, సూయిసైడ్ నోట్ కూడా దొరలేదు. మొదలు ఆమె పర్సనల్ సెక్రటరీ చూసి పోలీసులకు ఫోన్ చేసింది.''

''ఆమె పొడుగెంత?''

''అయిదడుగుల ఎనిమిదంగుళాలు''.

''నిస్సందేహంగా ఇది హత్యే. కేసు రీ ఓపెన్ చెయ్యండి'' అన్నాడు డిటెక్టివ్.

ఏ ఆధారంతో ఆ సలహా యిచ్చాడు డిటెక్టివ్?

సమాధానం: హతురాలు గుండెలమీద కాల్చుకుంది. అంటే పిస్తోలు ఒళ్లో పెట్టుకుని వుండాలి. తక్షణ మృత్యువు సంభవించి. ఆ తర్వాత , ఆమె చెయ్యి టేబుల్ మీద ఎలా పెట్టగలిగింది?

వుండాల... వాళ్ళేనా?'' అని అడిగాడు.

ముసలావిడ చూపులు నల్లగా కదిలి అంతలో చీకట్లో కలిసిపోయాయి. ''యే గుడిసెనాయినా?...'' అంటూ ఆవిడ పెదవులు విరిచి చిత్రమైన మూలుగు మూల్గింది. ''యెవురొస్తారో, యెవురుపోతారో? మేం యీతావుకొచ్చిందెప్పుడో నాకు గెవనంలేదు. మొన్నో, పొయినవారమో, లేకపోతే పొయిన పండగనాడో... యెప్పుడొచ్చినామో మేం?...''

హరేరామ హరేకృష్ణ రోడ్డుకు వుత్తరంగావుండే దేవస్థానం బస్టాండులో యాత్రికులు. అలజడి సృష్టిస్తున్నారు. రూయాసుపత్రిముందు రోగుల్ని పరామర్శించే సమయం దాటిపోయిందని చెబుతున్నట్టుగా మనుషులసందడి పలచబడుతోంది. తోపుడుబండ్ల ముందున్న జనం అమ్ముతున్న సరకులు నిండుకుపోతున్నాయని చాటుతున్నారు. మందిరంలోంచీ భజన శబ్దం మెల్లగా వినవస్తోంది.

''యెంత యిల్లు దొరికితే మాత్రం యిల్లిచ్చిన మడిసినే దొంగల్లోలేసి వచ్చేస్తావా నువ్వు?'' అంటూ మునిరత్నంరెడ్డి పెద్దగా సకిలిస్తూ మారెప్ప భుజం చరిచాడు.

మారెప్ప వులిక్కిపడి ''లేదు.. లేదన్నా... ఆ కరెంటు పోలు దగ్గిరుండే కొట్టంలో...'' అని గునిసాడు.

మునిరత్నంరెడ్డి దిబ్బపక్కనున్న గుడిసెకేసి తిరిగాక ''మీ అత్తామామనా? అయితే యింకేం? చూస్తివా నాగులమ్మ మగత్యం... పదపద... మాట్లాడేద్దారి...'' అంటూ కదలబోయాడు.

''వొద్దొద్దు.. నువ్వుండన్నా...'' అని మారెప్ప భయంతో వణుకుతూ, గొంతు తగ్గించి హెచ్చరించాడు. ''మా అత్తా మామాగాదు.... మా అమ్మా నాయినా యేమో అని...''

మునిరత్నంరెడ్డి వెకిలినవ్వు నవ్వి ముందుకు నడచాడు.

''మా నాయిన సంగతి నీకు తెలవదన్నా! కోపంతో వుండేటప్పుడా మనిషికి వొళ్లు తెలవదు. వుగ్రమొస్తే నరికి పారేస్తాడు'' అన్నాడు మారెప్ప కట్టు కదలకుండా.

మునిరత్నంరెడ్డి మీసంపైన చెయ్యేసి ''నేనుండంగా నీపైన చెయ్యేసే ధైర్యమెవుడికుండాదో రమ్మను బాంచెత్...'' అని మొరిసాడు.

మారెప్ప వెనక్కో అడుగేసి, క్రమంగా యెక్కువగా జీరబోతున్న గొంతుతో ''భాగాల పారీకత్తులప్పుడు మా చిన్నాయిన చెయ్యి నరికి పారేసినోడు... యింగా పోలీసుకేసు నడస్తానేవుండాది... మిగిలుండే ఆ రెండెకరాల్లో నాభాగం నాకీకుండా మా తమ్ముడికిచ్చినా యిచ్చేస్తాడు....'' అన్నాడు.

రోడ్డుపైన చీకటి చారికల్లా కదిలివచ్చిన వో మగవాడూ, స్త్రీ, పుట్టదాకా వచ్చాక పక్కకు తిరిగి గుడిసెదగ్గరికొచ్చారు. నెత్తిపైనున్న గోతం మూటను కిందికి దించిన మొగవాడు అలాగే గుడిసె చెక్కగోడకు ఆనుకుని బీడీ వెలిగించుకున్నాడు. వెనకేవచ్చిన స్త్రీ తన నెత్తిపైనుండే గుడ్డలమూటను విసురుగా కిందకు విసిరేసింది.

''రేయ్! యెవుడ్రానువ్వు? యీడికెందుకొచ్చినావు?'' అని గట్టిగా దబాయించాడు మునిరత్నంరెడ్డి.

ఆ మగవాడు పైకిలేచి, ముందుకొచ్చి ''రామాంజుల మేస్త్రీ యీ గుడిసెలో నన్నుండమన్నాడన్నా!'' అన్నాడు యినపపెనంలో గులకరాళ్ళు దొర్లించినట్టుగా పలుకుతున్న గొంతుతో.

''వాడెవుడ్రా దీన్ని నీకిచ్చేదానికి?'' మునిరత్నంరెడ్డి సుడిగాలిలా చెలరేగిపోయాడు. ''పదరా బయటికి... దీంట్లో యీ మారెప్పుండాడు... వాన్ని ఖాళీ జెయ్యించే మొనగాడెవుడో యిట్ల రమ్మను. వాన్నీ పొద్దు యిక్కడ్నే యీ నాగలమ్మకు పొలిచ్చేస్తాను... మ్మేయ్! నీతోనే చెప్తావుండేది.. ముందా బోకుల్నెత్తుకోని కదలండి... లేకపోతే....'' అని గాండ్రించాడు.

కొత్తగావచ్చిన మగవాడు తన భార్యకడ్డంగా వెళ్ళి నిల్చుని ''అన్నా! నేను బక్కప్ప... మాది పెనుగొండ దగ్గిర రాసింపల్లె... యీ గుడిసెకు రామాంజులు మేస్త్రీ దుడ్డుగూడా తీసుకున్నాడు... నేనన్యాయానికి పొయ్యేటోడ్ని గాదు.. మావూర్లో రెండువానలు బడినాంక నువ్వు నన్నిడ్చే వుండిపొమ్మన్నా వుండను. అంతదాంకా యీ తావు యిడిసి పెట్టను... మా రాసిం పల్లోళ్లతో పెట్టుకున్నోడెవుడూ బతికుండడు...'' అన్నాడు నిక్కచ్చిగా. రోడ్డుపైనో మోపెడ్ వచ్చి ఆగగానే ''యింకా యేమైనా సమాచారం గావాలంటే రామాంజులు మేస్త్రీనే వచ్చుండాడు. అడుక్కో...'' అని మళ్లీ బీడీపీల్చాడు.

మోపెడ్పైన పొట్టిగా, దిట్టంగా కూర్చున్న రామాంజులు ''యీ గుడిసెలో తొలినుంచీ నా మనుషులే వుండాల్రేరా! నువ్వుండు...'' అన్నాడు బక్కప్పతో.

పుట్టకు వీలయినంత దూరంలో నిలబడి అయోమయంగా చూస్తున్న యింద్రాణి వులిక్కిపడి, ముందుకొచ్చి ''యీ తావులో యింతకు ముందున్న మడుసులు నీకు తెలుసునాన్నా! మా అప్పా... అమ్మా.. చెల్లీ...'' అని గొంతుకేదో అడ్డం పడినట్టుగా ఆగిపోయింది.

దర్పంగా నిలబడివున్నారు.

''రాన్నా! సారిప్పటికిప్పుడు ఖాళీ జేసిపొమ్మంటా వుండాడు. కొంచెం నువ్వయినా చెప్పు....'' వో నలిగిన శరీరపు మనిషి ఆక్రోశించాడు.

రామాంజులు మోపెడును రోడ్డువారగా స్టాండేసి నిలబెట్టాక ''నమస్తే సార్! పాపం, కష్టం జేసుకునే మనుషులు.... కొంచెం టయమియ్యండి'' అని వినయంగా అడిగాడు.

''యెంత టయమీమంటారు సార్!'' పోలీసినస్పెక్టరు వ్యంగ్యంగా ప్రశ్నించాడు.

''కనాకష్టం పద్దినాలయినా...'' రామాంజులు వెనకనుంచీ మునిరత్నంరెడ్డి గొణిగాడు.

అతడిమాటలు వినబడనట్టుగా పోలీసినస్పెక్టరు రామాంజులుకేసి సూటిగా చూసి ''టెంపుల్వాళ్లు రిపోర్టిచ్చినారు. యీరోడ్డుపైనొచ్చే వీఐపీల కంతా కోపం వచ్చింది. రేపు మార్నింగ్కంతా యీ రోడ్డు



## నాది జీరో ఫిజిక్...

ఈ మాట త్రిషనో, తమన్నానో చెబితే టక్కున నమ్మేయొచ్చు. కానీ ఈ మాట చెప్పింది భారీ బొద్దుగుమ్మ నమిత. ప్రారంభంలో ''నేను సన్నగా రివటలా ఉండేదాన్ని. కోలీవుడ్లో అభిమానులు హీరోయిన్లు బొద్దుగా ఉంటేనే ఇష్టపడతారు. అందుకే కొద్దిగా లావెక్కాను. అభిమానులు ఎలా ఉంటే ఇష్టపడతారో అలా ఉండాలనేది నా వ్యక్తిగత అభిప్రాయం. కాకపోతే ఇప్పుడు సన్నబడడం అంటే కొద్దిగా కష్టమే అయినా, అసాధ్యం మాత్రం కాదు. టాలీవుడ్ కోసం కోలీవుడ్ అభిమానులను నిరాశపరచలేను కదా? ప్లీజ్ కొద్దిగా అర్థం చేసుకోండి'' అంటూ తెలుగు ప్రేక్షకులకు విజ్ఞప్తి చేస్తోంది నమిత.

రోడ్డు మొగదలలోంచీ పెద్దగా జనాలరావిడి వినిపిస్తోంది. తోపుడుబండ్లముందు మళ్లీ జనాల సందడి పెరిగిపోయివుంది. యెవరో దూరం నుంచీ ''సార్ పిలుస్తావుండాడు'' అని అరిచాడు.

రామాంజులు కిసుక్కుమని నవ్వి ''నన్నా! లేకపోతే యీ పెద్ద మేస్త్రీనా?'' అని ప్రశ్నించాడు.

''యిద్దరూ రండ్రా!...'' అన్న గొంతు టంగుమని మోగింది.

పుల్లరంగులోకి మారిన చొక్కాలూ, చినుగుల లుంగీలూ, పొగులువేలాడుతున్న పంచలూ, మసిపేలికల్లా కనబడుతున్న సవకాలూ, బక్కచిక్కిన శరీరాలూ, మట్టిగొట్టుకుపోయిన ఆకారాలూ కలిసి తయారైన బీదరికానికి మధ్యలో ధగధగలాడుతున్న నల్లటి మోటరుబైకూ, నలగని ఖాకీ దుస్తులు, యెర్రగా నిగనిగలాడుతున్న సబ్బినస్పెక్టరూ

సుద్ధంగా అద్దం మాదిరుండాల... ఆగుడిసెల్నంతా పీకి, ఆ డస్టబిన్లో పారేసి తగలబెట్టండి...'' అని పురమాయించాడు.

''మీరార్డరేస్తే కాదనేవాడెవుడుండాడు సా...'' రామాంజులు వినయంగా తలూపాడు.

గుంపులోంచీ వో యువకుడు ''తావు ఖాళీచేసేదానికే రెండు దినాలాన్నా పడతాది..'' అని మాటల్ని సాగదీశాడు.

''ఆపైన యేరోజ్లో సెటిలవతారు?'' పోలీసినస్పెక్టరు విసురుగా కొప్పడ్డాడు.

''యెక్కడికిపోతే మనదేం పొయ్యింది సార్! యీతావునంతా గలీజుచేసి పారేసినార్సార్ వీళ్ళు. యీ మన్నూ మశానం క్లీన్జేసేదానికి వారమయినా పడతాది. అయితే నేను రెండంటే రెండేదినాల్లో శుద్ధి జేయిస్తాను. రెండు దినాల టయమీండి'' అన్నాడు

రామాంజులు.

"రెండు దినాలయినాక మళ్లీ వస్తాను. యిక్కడెవ్వరైనా కనబడితే జైల్లో పడేస్తాను...." మాట్లాడుతూనే మోటరుసైకిలు స్టార్టుచేసుకుని జారుబండపైన దొర్లే చక్రంలా మోటరు బైకుతోబాటూ దూసుకుపోయాడు పోలీసినస్పెక్టరు. అతనటు కనుమరుగుకాగానే "సమత్సరంగా వుండాం... యిప్పుడొచ్చి పొమ్మంటే పోతామా?... పోము.... పోనేపోము...యేం చేస్తారో చేసుకోండి" అని గింజుకున్నాడో బక్కపల్చటి యువకుడు.

"రేయ్! నీవల్లే రెండుదినాల టయమొచ్చింది. నువ్వు నోర్మూసుకోనుంటే కనీసం వారమయినా తీసిచ్చుందును" అంటూ రామాంజులు మేస్త్రీ కసిరాడు.

"పంగుణిదాంకా వురవకొండలో వానలుపడవు. ఆ యరవదాంకా యిక్కడ్నే కాలందోస్తే బాగుణ్ణు" గుడ్డవూడిపోయిన గొడుగులాగున్న మనిషొకడు వాపోయాడు.

"వొరేయ్ యెవుడ్రా మమ్మల్నీత్తావు ఖాళీ.... జెయ్యించ్చేద్ది? యెవుడ్రా అంతప్పులావార్..." వెనక నుంచీ పడుతూ లేస్తూ వచ్చిన చింపిరి దుస్తులవాడొకడు, చేతులూ కాళ్ళూ విదిలిస్తూ గాలితో యుద్ధంచేస్తున్నట్టుగా కనిపించాడు. వాని వెనకే తూలుతూ వచ్చిన మాస్టీకుల్లో వొకడు "అంత్తే.. అన్... తే... నాకుగ్గానిపిచ్చి గ్రేగ్గింద్దంటే అడియాల్లం లేపేస్చ..." అని అస్పష్టంగా అరిచాడు. మరోవాడు "నీకీపొద్దు మూడిందిగ్రోయ్...." అని కిలారిస్తూ గణాచారిలా కదనుతొక్కసాగాడు.

"ఆటోనగర్లో తావుండాదన్నారు.... అందరూ ఆటికే పోదాంపదండి" తలపైనా, ముఖంలోనూ వున్న నల్లటి వెంట్రుకలుమాత్రమే యువకుడని తెలుపుతున్న మనిషొకడు ప్రకటించాడు.

"అవున్లే! ఆడయితే కొన్ని దినాలయినాంక తావంతా మీదేనని జెప్పి రంపుకు దిగొచ్చు...." పెద్దగా విసుక్కోబోయిన రామాంజులు యెర్రటి మోటరు సైకిలొచ్చి ఆగగానే "నమస్తే! నమస్తేన్నా!" అని వొంగి నమస్కారం చేశాడు.

రేకుతో చేసినట్టుగావున్న ఖద్దరు చొక్కాను పూర్తిగా ఆక్రమించిన ఆరోగ్యంతో మిసమిసలాడుతున్న యువకుడు హుందాగా తలాడించాడు.

"నేనన్నా! రామాంజులు మేస్త్రీ... మాది తొండవాడ..." అన్నాడు రామాంజులు.

"రేపు తెల్లారితో రాజీవ్‌నగర్లో మీటింగు... మీ వోళ్లనంతా పంపియ్యి.... వొక్కడుగూడా తప్పోగూడదు" అన్నాడా యువకుడు.

"రేపాన్నా? రేపు... రేపు... రేపు స్లాబుపనిపెట్టుకున్నా... పంచమి.. మంచిదినం.. కనీసం యిరవయిముప్పయిమందయినా వచ్చేకావాల్ల..." మునిరత్నం రెడ్డి గుంపులోంచీ వేరుగావచ్చి గింజుకున్నాడు.

అతనికేసి వురిమిచూశాక "తిండిగిండీ అంతా అక్కడ్నే!... పొద్దన యెనిమిదికంతా అందరూ రాజీవ్‌నగర్లోవుండాల..." అన్నాడు ఖద్దరుయువకుడు.

"నువ్వన్నితూర్లు చెప్పాలాన్నా వీళ్ళు రాకుండా వుంటే నేనుగొమ్మునుంటానా?... అయితే యిప్పుడే యినస్పెక్టరు సారొచ్చి రెండంటే రెండుదినాల్లో యీతావు ఖాళీజెయ్యమని అర్డరేసిపోయినాడు. రేపు మీటింగుకొస్తే యీ తావును ఖాళీజేసేదయితిందా చెప్పు...?" అని అడిగాడు రామాంజులు బాధపడుతున్నట్టుగా ముఖంపెట్టి.

ఖద్దరు యువకుడు బంగారుగొలుసున్న చేతివాచీలోకి చూశాక "యెవురూ పోవల్సిన పన్లేదు. యీడ్నే వుండండి.. కావాలంటే ఆ యెస్పియ్యితో వొకమాట చెప్పమని అన్నతో చెప్తాను... రేపు తెల్లారితో మాత్రం అందరూ అక్కడికి రావాల్ల....." అంటూ మోటర్‌సైకిలు కిక్కర్‌ను గట్టిగా తొక్కాడు.

క్రమంగా దూరమైపోతున్న ఖద్దరుదుస్తులకేసి చేయిచాపుతూ "భలే అదురుష్టంరా మీది! సరిగ్గా దేవుడే అంపిచ్చినట్టుగా యెట్లొచ్చినాడో చూడండి... అందురికీ మీ మాదిరిగా కొండకింద ఆ దీపాలు జూస్తావుండే రాత రాసుండదు...." అని నవ్వాడు రామాంజులు.

"అవున్నా! నిజంగా దేముడే!" గుంపులోంచీ నల్లటినామంలాగున్న యువకుడొకడు పరవశంగా చేతులు జోడించాడు.

పుట్టదాకావచ్చాక మెనుతిరిగి, తనవెంటే వస్తున్న జనాల్నిచూసి "యింకేం, పొయి అందరూ సట్టంగా పనుకోబోండి. రేపంతా లీవేగదా! మధ్యానం బిర్యానీ, రేత్రికి మందూ, పనేమీలేకుండానే కూలీ... మీ మాదిరిగా పెట్టి పుట్టినోళ్ళెవరుండారు?" అంటూ రామాంజులు వుషారెక్కించాడు.




పుట్టపక్కనున్న గుడిసెదగ్గర, మండుతున్న మూడురాళ్ళ పొయ్యిముందుకూర్చున్న బక్కప్ప పెళ్ళాం "వొక గడియట్ల కుర్చోన్నా! నీగ్గూడా యీ పొద్దు మాయింట్లోనే కూడూ..." అని రామాంజులనాహ్వానించింది.

రామాంజులు వెనకేవచ్చిన మారెప్పను చూస్తూనే గుడిసెవెనక చీకట్లో ముగ్గుతలముసలావిడ పక్కన కూర్చున్న యింద్రాణి ఆపసోపాలు పడుతూ పైకిలేచి "యీ బీడీ ముక్కలు జూస్తివా! యివి మానాయిన తాగే గనేష్ బీడీలు...." అని అంగలార్చింది.

రోడ్డుపక్కనపడివున్న గోతం మూటను పైకెత్తుకోబోతూ "సర్లే పోదాం గానీ రా! యీ పుట్టంటే బయమంటివి గదా..." అన్నాడు మారెప్ప.

"యీతావులో మా అమ్మానాయినా చానా దినాలు వుండిపొయినట్టుండారు. ఆ చొక్కాయి గుడ్డనించీ మానాయిన వాసనే వస్తావుండాది. యీ అవ్వ మాటలింటావుంటే మా అమ్మ మాట్లాడినట్టేవుండాది... యీడ్నే వుండి పోదాంలే!" అంది యింద్రాణి నిబ్బరంగా.

మోపెడ్‌పైన కూచోబోతున్న రామాంజులకేసి మారెప్ప ప్రాధేయపడుతున్నట్టుగా చూశాడు. తరువాత రోడ్డు పైన్నుంచీ గుడిసెల్లోకి పాకుతున్నట్టుగా నడుస్తున్న మనుషులకేసి తేరి పారజూశాడు.

"మీ పెద్ద మేస్త్రీ కోసరమా! యిక్కడ వాని తోకాడదని తెలిసిపోలేదా నీకింకా? యెప్పుడో జారుకున్నాడు వాడు" అంటూ రామాంజులు వెటకారంచేశాడు.

"రేపుట్నించీ నీ పనిలోకే వస్తానన్నా! నాపెండ్లానికిప్పుడు తొమ్మిదోనెల... యీడైతే ఆస్పత్రిదెగ్గిర... పక్కనే ఆ అవ్వగూడా తోడుంటాది. నేను పనిలోకి పొయ్యేదానికి సౌక్రింగా వుంటాది..." అంటూ మారెప్ప దీనంగా వేడుకున్నాడు.

రామాంజులు మేస్త్రీ మోపెడ్ ఆక్సిలరేటర్ తిప్పుతూ "రేయ్! బక్కోడా! యీడుండే అందరు మొగోల్లమాదిరిగా తానంజేస్తానే ముక్కలదాంకా తాగేసి నిద్రబొయ్యేవు. రేపు తెల్లారితే అందుర్నీ రాజీవ్‌నగర్‌కు తోలుకోని రావాల్ల... తెల్సిందా?" అని అడిగాడు.

బక్కప్ప వుత్సాహంగా జిల్లలాగెంతి "మళ్లా మళ్లా నాకు చెప్పాల్సిన పన్లేదన్నా!" అని గొంతెత్తి సమాధానం చెప్పాడు.

రోడ్డుపైకి వెళ్తోన్న జీపువెనక మోపెడ్ దూడలా బయల్దేరింది.

పుట్టపక్కన పొయ్యిపైన పోపుదినుసులు చిటపటలాడసాగాయి.

రోడ్డు చివర్లో దిగాలుగా పడిపోయిన గోతంమూట పక్కన నిల్చున్న గర్భిణీ స్త్రీ, పుట్టకెదురుగావున్న గుడిసెకేసి చూస్తూ వెక్కిళ్ళు పెట్టసాగింది. ఆమెపక్కన నిల్చున్న గడ్డం యువకుడు, రోడ్డు కవతలి వరసలో వున్న గుడిసెలకేసి భయం భయంగా చూడసాగాడు.

హరేరామ హరేకృష్ణ మందిరంలోంచీ యెటూగాని వేళలో హారతిగంట పెద్దగా మోగసాగింది.

✻

రచయిత సెల్ నెం: 9866243659